# రైతులను కన్నీళ్లు పెట్టిస్తున్న సర్కార్

## దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి



దుబ్బాక మార్కెట్‌యార్డులో రైతుల ధాన్యం పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

దుబ్బాక, అక్టోబర్ 23 : కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు కష్టాలు, కన్నీళ్లే దిక్కయ్యాయని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవాలపై హడావిడి చేయడం తప్ప రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయడంలో ప్రభుత్వం ఆసక్తి కనబరచడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం దుబ్బాక మార్కెట్‌యార్డును ఎమ్మెల్యే ఆకస్మికంగా పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు. ముఖ్యంగా రైతులను అరిగోస పెడుతుందని మండిపడ్డారు. రైతులను కన్నీళ్లు పెట్టిస్తున్న కాంగ్రెస్ సర్కారుకు పతనం తప్పదన్నారు. దుబ్బాక మున్సిపల్ పరిధిలోని దుంపలపల్లి, చెల్లాపూర్, మండలంలోని రఘోత్తంపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఎలక్ట్రిసిటీ దుబ్బాక ఏడీఏగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన గంగాధర్ ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఎస్సీఎస్టీ కమిషన్ చైర్మ న్ బక్కి వెంకటయ్య, దుబ్బాక మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నే వనితాభూంరెడ్డి , వైస్ చైర్‌పర్సన్ అధికం సుగుణ బాలకిషన్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ కైలాష్, కౌన్సిలర్లు ఇల్లెందుల శ్రీనివాస్, ఆస యాదగిరి, స్వామి, బీఆర్‌ఎస్ నా యకులు రొట్టె రాజమౌళి, ఎల్లారెడ్డి, భూం రెడ్డి, రవీందర్‌రెడ్డి, కిషన్‌రెడ్డి ఉన్నారు.

**కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలి**

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), అక్టోబర్ 23 : రైతులు తాము పండించి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. బుధవారం అక్బర్‌పేట-భూంపల్లి మండల పరిధిలోని మోతె, భూంపల్లి, బేగంపేటతో పాటు ఆయా గ్రామాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలను ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యతో కలిసి ప్రారంభించారు. మాజీ సర్పంచ్ కాలేరు శ్రీనివాస్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు జీడిపల్లి రవి, నాయకులు కృష్ణ, స్వామి, సురేశ్, రాజేశ్వర్, చంద్రం, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే హరీశ్ రావు పరామర్శ



గూడ శ్రీనివాస్ రెడ్డిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే హరీశ్ రావు

సిద్దిపేట, అక్టోబర్ 23 : సిద్దిపేట పట్టణంలో పలు కుటుంబాలను మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు బుధవారం పరామర్శించారు. సిద్దిపేట పట్టణంలోని ఒకటో వార్డు లింగారెడ్డిపల్లికి చెందిన కృష్ణారెడ్డి ఇటీవల మృతిచెందగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు, బీఆర్‌ఎస్‌నేత బోనాల రాజేశం తల్లి మల్లవ్వ అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు. పట్టణంలోని 15వ వార్డు ఇమంబాదుకు చెందిన బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గూడ శ్రీనివాస్ రెడ్డి తల్లి మృతిచెందగా, కుటుంబాన్ని పరామర్శించారు. సాజిద్‌పుర చెందిన తంజీం ఉల్ మజీద్ మాజీ అధ్యక్షుడు మమ్మద్ మొయిద్దీన్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఎమ్మెల్యే హరీశ్ రావు వెంట మాజీ ఎమ్మెల్సీ ఫరూఖ్ హుస్సేన్, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణ శర్మ, కౌన్సిలర్ సాయి అన్నగారు సుం దర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల సాయిరాం, నాయకులు పాతూరు శ్రీనివాస్ రామస్వామి, కేఎన్‌రెడ్డి, మహేశ్, అశోక్ ఉన్నారు.

**కొండపాకలో..**

కొండపాక(కుకునూరుపల్లి), అక్టోబర్ 23 : కుకునూరుపల్లి మండల కేంద్రానికి చెందిన బీఆర్‌ఎస్ మైనార్టీ నాయకుడు హసన్ రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆర్వీఎం దవఖానలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. విషయం తెలుసుకున్న గజ్వేల్ బీఆర్‌ఎస్ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి బుధవారం మృ తుడి కుటుంబాన్ని పరామర్శించారు. పీఏసీఎస్ వైస్ చైర్మన్ పిస్క అమరేందర్, నాయకులు లక్ష్మణ్‌రాజు, కోల రవీందర్, అహ్మద్, సంపత్, అజీమొద్దీన్ ఉన్నారు.



కుకునూరుపల్లిలో బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

## రిజిస్టర్లను తనిఖీ చేసిన జడ్జి



సమావేశంలో మాట్లాడుతున్న జడ్జి స్వాతిరెడ్డి

సిద్దిపేట టౌన్,అక్టోబర్23 : సిద్దిపేట జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జడ్జి స్వాతిరెడ్డి లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్, ప్యానెల్ న్యాయవాదులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ ఆఫీస్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ




విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేస్తున్న జిల్లా విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి

దుబ్బాక, అక్టోబర్ 23 : విద్యార్థులు చదువుతో పాటు సేవాభావాన్ని అలవరచుకోవాలని సిద్దిపేట జిల్లా విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. బుధవారం దుబ్బాక మండలం తిమ్మాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బెస్ట్ రన్నర్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 24 మంది నిరుపేద విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేశారు. అనంతరం వంట గదిలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మెనుప్రకారం విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలని సూచించారు. ఎంఈవో ప్రభుదాసు, తిమ్మాపూర్, పద్మనాభునిపల్లి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పెంటయ్య, మల్లికార్జున్ తదితరులు ఉన్నారు.

## బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి

దుబ్బాక, అక్టోబర్ 23: గ్రామాల్లో ప్రజలకు మెరుగైన సేవలందించడంతో పాటు గ్రామాలాభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా పంచాయతీ అధికారి దేవకీదేవి పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. బుధవారం దుబ్బాక ఎంపీడీవో కార్యాలయంలో దుబ్బాక, మిరుదొడ్డి, తొగుట, దౌల్తాబాద్ మండలాల పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. విధి నిర్వాహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. డీఎల్పీవో మల్లికార్జున్‌రెడ్డి, దుబ్బాక ఎంపీడీవో భాస్కర శర్మ పాల్గొన్నారు.

## రిజర్వాయర్‌తో ఇండ్లలోకి నీరు..



చెల్కలపల్లి గ్రామస్తులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి

చిన్నకోడూర్ అక్టోబర్ 23 : అనంతగిరి రిజర్వాయర్‌తో ఇండ్లలోకి నీరు వస్తున్నదని అదనపు టీఎంసీ నిర్మాణ పనుల కోసం చేపట్టే బ్లాస్టింగ్‌లతో ఇల్లు బీటలు వాడుతున్నాయని తాము గ్రామంలో ఉండలేకపోతున్నామని మండలంలోని చెల్కలపల్లి గ్రామస్తులు బుధవారం పంప్ హౌస్ వద్ద ఆందోళనకు దిగారు. ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ ఇచ్చి పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు. విషయాన్ని తెలుసుకు న్న సిద్దిపేట అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి గ్రామాన్ని సందర్శించారు. గ్రామస్తులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. వారు నివేదికను ఉన్నతాధికారులకు ఫి ర్యాదు చేసి న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు.

## ప్రొటోకాల్ ఉల్లంఘనపై ఫిర్యాదు



అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

సిద్దిపేట కలెక్టరేట్,అక్టోబర్ 23: సిద్దిపేట నియోజకవర్గంలో అధికారుల ప్రోత్సాహంతో కాంగ్రెస్ నాయకులు ప్రోటోకాల్ ఉల్లఘింస్తున్నారని బీఆర్‌ఎస్ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్దిపేట నియోజకవర్గంలో ప్రభుత్వ అధికారులు ఐకేపీ సెంటర్ ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించే కార్యక్రమాన్ని ఎటువంటి రాజ్యాంగబద్ధమైన పదవులు లేని కాంగ్రెస్ నాయకులతో ప్రారంభిస్తున్నారని అన్నారు. ఎలాంటి పదవి లేని కాంగ్రెస్ నాయకులు ప్రారంభిస్తున్న ఆధారాలు , వినతి పత్రాన్ని అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి యువకుడి ఆత్మహత్య

మద్దూరు(ధూళిమిట్ట), అక్టోబర్ 23 : పురుగుల మందు తాగి ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మద్దూరు మండలంలోని లద్నూర్ గ్రామంలో బుధవారం సాయంత్రం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన పూల బూదమ్మ-మల్లేశం దంపతుల కుమారుడు పూల రాజు (22) గతేడాది డిగ్రీ పూర్తి చేసి, వ్యవసాయంలో తల్లిదండ్రులకు సహాయపడుతున్నాడు. ఈ క్రమంలో ఉదయం పత్తిని మార్కెట్ విక్రయించి మధ్యాహ్నం ఇంటికి చేరుకొని, తన వ్యవసాయ బావివద్దకు వెళ్లి పురుగుల మందు తాగాడు. బాధకు తట్టుకోలేక తన స్నేహితునికి ఫోన్ చేసి పురుగుల మందు తాగినట్లు తెలిపాడు. దీంతో స్నేహితుడు బావి వద్దకు చేరుకొని బైక్‌పై స్థానిక పీహెచ్‌సీకి తీసుకరాగా అక్కడి వైద్యుల సూచన మేరకు జనగామ సర్కారు దవఖానకు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. రాజు మృ తికి కారణాలు తెలియరాలేదు.

**CHANGE OF NAME**

I, NAMBURI SIRISHA RAO, W/o. Namburi Ramalingeswar Rao, R/o. H.No. 10-4/2, Pregnapur Road, Gajwel Town & Mandal, Siddipet (D), TS, hereby inform that My actual Name is GOVARDHANAGIRI SIRISHA, D/o. Kodanda Ramaiah. After Marriage My Name Changed as NAMBURI SIRISHA RAO, W/o. Namburi Ramalingeswar Rao. Both Names belong to me.

## జాతీయ రహదారి నిర్మాణపనులు త్వరగా పూర్తి చేయాలి

### కలెక్టర్ మనుచౌదరి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మనుచౌదరి

సిద్దిపేట కలెక్టరేట్, అక్టోబర్ 23 : జాతీయ రహదారి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని కలెక్టక్ మను చౌదరి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో రెవెన్యూ, నేషనల్ హైవే అధికారులతో సమావేశం నిర్వహించా రు. సిరిసిల్ల జాతీయ రహదారి నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రక్రియ ప్రారంభించి ఇన్ టైమ్‌లో భూ సేకరణ పూర్తి చేయాలని అన్నారు. మెదక్ ఎల్కతుర్తి జాతీయ రహదారిలో మెదక్ సిద్దిపేట మధ్య నిర్మాణం పూర్తి కాని ప్రాంతాల్లో వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఆర్డీవో సదానందం, నేషనల్ హైవే ఈఈ బలరామకృష్ణయ్య సంబంధిత మండలాల తాహసీల్దార్లు పాల్గొన్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ కార్యాలయాన్ని తెలంగాణ డీజీపీ సందర్శించిన సందర్భంగా సీపీ కార్యాలయంలో కలెక్టర్ మను చౌదరి డీజీపీని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

## ప్రయోగాత్మక బోధన ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత

హుస్నాబాద్/ హుస్నాబాద్‌రూరల్, అక్టోబర్ 23: ప్రయోగాత్మక బోధన ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించవచ్చని కలెక్టర్ మనుచౌదరి అన్నారు. బుధవారం హుస్నాబాద్ పట్టణంలోని జడ్పీహెచ్‌ఎస్ బాలుర, బాలికల పాఠశాలలను సందర్శించి సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్‌లను కలెక్టర్ పరిశీలించారు. హుస్నాబాద్ మండలంలోని పోతారం(ఎస్) గ్రామంలో అరుంధతి ఎస్‌హెచ్‌జీ ఇండస్ట్రీస్ ద్వారా తయారు చేస్తున్న నాన్ ఓవెన్ క్లాత్ బ్యాగ్స్, బఫ్ ప్లేట్ల తయారీ, టైలరింగ్ యూనిట్లను ఆయన పరిశీలించారు. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా నాన్ ఓవెన్ క్లాత్ బ్యాగ్‌ల తయారీ బాగుందని అభినందించారు. డీఆర్డీవో జయదేవ్‌ఆర్య, తహసీల్దార్ రవీందర్ తదితరులు ఉన్నారు.

## హామీలు అమలు చేయడంతో ప్రభుత్వ విఫలం

రాయపోల్,అక్టోబర్ 23 : ఎన్నికల్లో ఇచ్చి న మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎకరాకు రూ.15వేల ఇవ్వాలని, లేని పక్షంలో రైతులతో రేవంత్ సర్కార్‌కు రణరంగం తప్పదని రాయపోల్ మాజీ జడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి అన్నారు. బుధవారం మండలంలోని తిమ్మక్కపల్లిలో విలేకరుతో మాట్లాడుతూ మోసపూరిత హామీలతో ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా రైతు వ్యతిరేక విధనాలు అవలబింస్తుందని విమర్శించారు. రైతులకు పెట్టుబడి సహాయాన్ని వెంటనే అందిచాలని ఆయన డిమాండ్ చేశారు.

## ప్రజా సమస్యలు పట్టని ప్రభుత్వం

చేర్యాల, అక్టోబర్ 23 : ప్రజా సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కారు అమలు విస్మరిస్తున్నదని సీపీఎం మండల కార్యదర్శి కొంగరి వెంకట్‌మావో ఆరోపించారు. మండలంలోని పాత దొమ్మాట గ్రామంలో బుధవారం గుజ్జ క కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీపీఎం జెండాను వెంకట్‌మావో ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో వెంకట్‌మావో మాట్లాడుతూ పాత దొమ్మాట, కొత్త దొమ్మాట మధ్య మూడు కిలోమీటర్ల మేరకు బీటీ రోడ్డు నిర్మిస్తే ప్రజలకు ఎంతో వసతి కలుగుతుందన్నారు. గ్రా మశాఖ కార్యదర్శిగా వం కాయల కనకయ్య, సోషల్ మీడియా బాధ్యుడిగా గాలిపల్లి వెంకట్‌రామ్‌రెడ్డిని నియమించారు. సమావేశంలో నాయకులు గొర్రె శ్రీనివాస్, మైపాల్,శంకర్, నర్సింహులు, నర్సయ్య, తిరుపతి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## చెరువు కట్టలను కూల్చివేయకుండా చర్యలు తీసుకోవాలి

చేర్యాల, అక్టోబర్ 23 : మండలంలోని వేచరేణి గ్రామానికి చెందిన తుమ్మలకుంట, అబ్బాయికుంట, కొండాయి చెరువు, తాళ్ల కుంటలను సర్వే చేసి హద్దులు నిర్ధారించాలని కోరుతూ గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘానికి చెందిన శంకర్, నరేశ్, నాగరాజు, వెంకటేశ్,సాయికుమార్ తదితరులు తహసీల్దార్, ఇరిగేషన్ అధికారులకు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఎర్రకుంట, నాగుల కుంటలో చేపలు పెంపకం చేసుకుని జీవనం సాగిస్తున్నామని, గ్రామానికి చెందిన పలువురు చెరువు కట్టలను కూల్చివేస్తున్నారని దీంతో తాము జీవనోపాది కోల్పోయే పరిస్థితి నెలకొందని తమకు న్యాయం చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

## 'ఆశల' సమస్యలు పరిష్కరించాలి




బీఆర్‌టీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న ఆశాలు

సిద్దిపేట కలెక్టరేట్, అక్టోబర్ 23 : ఆశ కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని బీఆర్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి మంచె నర్సింహులు డిమాం డ్ చేశారు. ఈ సందర్భంగా మంచె నర్సింహులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మొండి వైఖరి వల్ల ఇప్పటి వరకు ఆశాల సమస్యలు పరిష్కారం కాలేదని నిరసనగా బుధవారం కలెక్టర్ ఎదుట ర్యాలీగా వచ్చి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. ఆశాల రాష్ట్ర అధ్యక్షురాలు సంతోష, సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలు లక్ష్మి, కార్యదర్శి కనకవ్వ, బీఆర్‌టీ యూ రాష్ట్ర కార్యదర్శి నర్సింహులు, నాయకులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి



దుబ్బాకలో గ్రంథాలయాన్ని పరిశీలిస్తున్న జిల్లా చైర్మన్ లింగమూర్తి

మిరుదొడ్డి, అక్టోబర్ 23 : గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని సంస్థ చైర్మన్ కడెం లింగమూర్తి అన్నారు. బుధవారం మిరుదొడ్డి గ్రంథాలయాన్ని అకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. కార్యదర్శి రవీందర్ రెడ్డి, అధికారులు తిరుపతి రెడ్డి, రాజు, రాములు పాల్గొన్నారు.

**దుబ్బాకలో..**

దుబ్బాక, అక్టోబర్ 23 : దుబ్బాకలో గ్రంథాలయానికి పక్కా భవనం నిర్మించి సమస్య పరిష్కరిస్తామని సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ లింగమూర్తి తెలిపారు. బుధవారం దుబ్బాకలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న గ్రంథాలయాన్ని ఆయన పరిశీలించారు. దుబ్బాకలో గ్రంథాలయ భవనానికి రూ. 2 కోట్లు మంజూరయ్యాయని, త్వరలోనే స్థల సేకరణ చేపట్టి పక్కా భవనం నిర్మాంచేందుకు కృషి చేస్తామని తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

బెజ్జంకి, అక్టోబర్ 23 : మండలంలోని దేవక్కపల్లి, వడ్లూర్, గూడెం, లక్ష్మీపూర్, వీరాపూర్, దాచారం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతుల వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ తన్నీరు శరత్‌రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, సీఈవో శ్రీనివాస్, డైరెక్టర్లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దామోదర్, మండలాధ్యక్షుడు రత్నాకర్‌రెడ్డి, రైతులు, అధికారులు పాల్గొన్నారు.

**మద్దతు ధర కోసమే ..**

రాయపోల్,సెప్టెంబర్ 23 : రైతులు పండించిన ధాన్యాన్ని కోనుగోలు కేంద్రంలో విక్రయించి గిట్టు బాటు ధర పొందాలని రాయపోల్ ఐకేపీ ఏపీఎం కిషన్ అన్నారు. బుధవారం మండలంలోని తిమ్మక్కపల్లితో పాటు వివిధ గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కోనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి యాదగిరి,మాజీ జడ్పీటీసీ యాదగిరి,మాజీ ఏఎంసీ చైర్మన్ ఇప్ప లక్ష్మి, మాజీ సర్పంచ్‌లు రాజిరెడ్డి, మల్లేశం, నాయకులు పాల్గొన్నారు.

**చిన్నకోడూర్‌లో..**

చిన్నకోడూర్, అక్టోబర్ 23 : చిన్నకోట మండలంలోని మైలారం ఎల్లాయిపల్లి, రంగయ్యపల్లి గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను బుధవారం తహసీల్దార్ జయలక్ష్మి ప్రారంభించారు. ఐకేపీ ఏపీఎం ఆంజనేయులు సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

## ఉచిత శిక్షణను వినియోగించుకోవాలి

సిద్దిపేట టౌన్,అక్టోబర్ 23 : నిరుద్యోగ యువతను దృష్టిలో ఉంచుకొని జూట్‌బ్యాగ్స్ తయారీ, ఫుడ్ ప్రాసెసింగ్‌లపై ఉచిత శిక్షణను ఇవ్వనున్నామని నిర్వాహకుడు డాక్టర్ సుదర్శన్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సంస్థ నేషనల్ ఆఫ్ డియేషన్ ఆఫ్ మైక్రో స్మాల్ అండ్ మీడియా ఎంటర్‌ప్రైజెస్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు సిద్దిపేటలో నెల రోజుల పాటు జూట్ బ్యాగ్స్, ఫుడ్ ప్రాసెంగ్‌లపై శిక్షణ ఇస్తామన్నారు. శిక్షణ తీసుకున్న వారికి భారత్ ప్రభుత్వం నుంచి సర్టిఫికెట్ అందిస్తామన్నారు. ఆసక్తి గల యువత శిక్షణ పొందడానికి 949459108 నెంబర్లు సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు.

## వీఆర్‌ఏ వారసులకు ఉద్యోగ ఉత్తర్వులను ఇవ్వాలి

సిద్దిపేట టౌన్, అక్టోబర్ 23 : వీఆర్‌ఏ వారసులకు కాంగ్రెస్ సర్కార్ ఉద్యోగ ఉత్తర్వులను వెంటనే ఇవ్వాలని వీఆర్‌ఏ వారసుల జిల్లా అధ్యక్షుడు గుడుమల్ల రాజలింగం డిమాండ్ చేశారు. సిద్దిపేటలో 61 ఏండ్లపైబడిన వీఆర్‌ఏ వారసుల సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా రాజలింగం మాట్లాడారు. ప్రస్తుతం 3,7 97 వీఆర్‌ఏలు పనిచేస్తున్నారని వయస్సు పైబడి అనారోగ్యం పాలైన తండ్రుల స్థానం లో వారి వారసులు కొందరు వీఆర్‌ఏలుగా విధులు నిర్వహిస్తున్నామన్నారు. ప్రభు త్వం తక్షణమే వీఆర్‌ఏ వారసులకు ఉద్యోగ ఉత్తర్వులను ఇచ్చి దళిత, బలహీన వర్గాల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. శ్రీనివాస్, వెంకటయ్య, కనకయ్య, వెంకటేశ్, ప్రశాంత్, నరసింహ, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## టీచర్ల బదిలీల్లో అక్రమాలు ?

**స్పౌజ్ పాయింట్ల దుర్వినియోగం**

చేర్యాల, అక్టోబర్ 23 : ప్రభుత్వం ఇటీవల చేపట్టిన బదిలీల్లో అక్రమాలు జరిగాయని పలు ఉపాధ్యాయ సంఘాలు ఆరోపిస్తున్నాయి. జూన్‌లో జరిగిన ఉపాధ్యాయ బదిలీల్లో అక్రమాలు జరగడం..స్పౌజ్ పాయింట్ల దుర్వినియోగానికి పాల్పడడంతో అర్హత కలిగిన ఉపాధ్యాయులు నష్టపోతున్నారు. ఉపాధ్యాయ బదిలీల విషయంలో స్పౌజ్ పాయింట్లు కీలకం. మండలంలో స్పౌజ్ విభాగంలో జరిగిన బదిలీలో అక్రమాలు జరిగాయని పలువురు ఉపాధ్యాయులు చర్చించుకుంటున్నారు. ఎస్జీటీల బదిలీలో మద్దూరు మండలంలో పని చేసే మహిళా ఉపాధ్యాయురాలు స్పౌజ్ అవకాశంతో ఎక్కువ పాయింట్లు పొంది చేర్యాల మండలానికి బదిలీ అయ్యారు. కానీ, నిబంధనల ప్రకారం ఆమె భర్త పని చేస్తున్న జడ్పీహెచ్‌ఎస్ ఆకునూరుకు సమీప పాఠశాలకు బదిలీ ఆప్షన్ ఇవ్వాలి, కానీ, నిబంధనలకు విరుద్ధంగా జనగామ, సిద్దిపేట ప్రధాన రహదారికి పక్కనే ఉన్న ముస్త్యాల ప్రాథమిక పాఠశాలకు ఆప్షన్ ఇచ్చి బదిలీ అయ్యారు.ఈ తతంగం గుర్తించిన ఉపాధ్యాయ సంఘం నాయకులు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసినా ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. బదిలీపై వచ్చిన సదరు టీచర్ వివిధ రకాలకు లాబీయింగ్ జరిపి ముస్త్యాలలో తిష్టవేశారు.ఇలాంటి బదిలీల వల్ల అర్హులైన ఉపాధ్యాయులకు తీవ్ర నష్టం వాటిల్లింది.భార్యాభర్తలు ఒకేచోట పని చేసేందుకు మానవీయ కోణంలో స్పౌజ్ పాయింట్లను సర్కారు కల్పించింది, ఈ స్పౌజ్ పాయింట్ల వ్యవహారంలో అక్రమాలకు తెరలేవడం గమనార్హం. ఉన్నతాధికారులు స్పందించి ఇలాంటి ఘటన పై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

## ఏ హోదాతో కొమ్మూరి కేంద్రాలు ప్రారంభిస్తారు ?

చేర్యాల, అక్టోబర్ 23 : అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమి చెందిన కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఏ హోదాతో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారని బీఆర్‌ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మంగోలు చంటి ప్రశ్నించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఓటమి చెందిన నాయకులు అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనడం సిగ్గుచేటన్నారు. ప్రొటోకాల్‌కు భిన్నంగా కొమ్మూరి వ్యవహరించడాన్ని మేధావులు, రాజకీయ పార్టీల నేతలు గమనిస్తున్నారని తెలిపారు. ముమ్మందు జరిగే ఎన్నికల్లో అధికార పార్టీకి చెందిన నాయకులు ఓడిపోతే వారిని మున్సిపల్ చైర్మన్లుగా, కౌన్సిలర్లుగా, సర్పంచ్, ఎంపీటీసీలుగా మున్సిపల్, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో కూర్చొబెడుతారా అన్ని ప్రశ్నించారు. ఇకనైనా కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించడం మానుకోవాలని హితవు పలికారు.

## ప్లాట్లకు అడ్డంగా మిషన్ భగీరథ పనులు



ఓపెన్ ప్లాట్‌కు అడ్డంగా ఏర్పాటు చేసిన పైప్‌లైన్,గేట్‌వాల్వ్

చేర్యాల, అక్టోబర్ 23 : ఓపెన్ ప్లాట్స్‌కు అడ్డంగా మిషన్ భగీరథ పైపు లైన్లు వేయడం గేట్‌వాల్వ్ ఏర్పాటు చేసి నిర్మాణాలు చేపడుతుండడంతో పలువురు స్థలాల యజమానులు ఇబ్బందులు పడుతున్నారు.మొదట తాత్కాలికంగా గేట్‌వాల్వ్, పైపు లైన్లు అంటూ మిషన్ భగీరథ అధికారులు, సిబ్బంది యజమానులకు తెలిపి వాటిని శాశ్వత నిర్మాణాలుగా మారుస్తుండడంతో యజమానులకు తిప్పలు తప్పడం లేవు. పట్టణంలోని మార్కెట్ యార్డు ఆనుకుని ఉన్న వంగపల్లి వెంకటేశం ప్లాట్‌కు అడ్డంగా మిషన్ భగీరథ పైపులైన్ వేసి దానిపైన గేట్‌వాల్వ్‌ను అధికారులు ఏర్పాటు చేశారు.దీనిని గమనించిన సదరు యజమాని దీని వల్ల ఇబ్బంది ఏర్పడుతుందని వెంటనే దానిని మార్చాలని కోరినప్పటికీ మిషన్ భగీరథఅధికారులు, సిబ్బంది పట్టించుకోవడం లేదని ఆయన వాపోయారు.

## రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు చరణ్

చేర్యాల, అక్టోబర్ 23 : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్‌మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న కర్రోళ్ల చరణ్ రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఎన్. జ్యోతి తెలిపారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో జరిగిన అండర్-19 సిద్దిపేట జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో చరణ్ చేర్యాల జూనియర్ కళాశాల నుంచి ప్రాతినిధ్యం వహించి ప్రతిభ చూపించి ఉమ్మడి మెదక్ జిల్లా జట్టుకు ఎంపికైయ్యాడు. అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలి

మిరుదొడ్డి, అక్టోబర్ 23 : విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్ షిప్‌లను విడుదల చేయాలని దళిత బహుజన ఫ్రంట్ (డీబీఎఫ్) జాతీయ ప్రధాన కార్యదర్శి పెద్ద లింగన్న గారి శంకర్ అన్నారు. బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ.8 కోట్లకు పైగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్‌లను విడుదల చేసి పేద విద్యార్థులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో డీబీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు భీమ్ శేఖర్, ప్రధాన కార్యదర్శి భ్యాగరి వేణు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి చేయూత

హుస్నాబాద్‌టౌన్, అక్టోబర్ 23 : హుస్నాబాద్ పట్టణానికి చెందిన గాజుల లక్ష్మీనారాయణ ఇటీవల మృతిచెందాడు. బుధవారం కుటుంబానికి 25 కేజీల బియ్యాన్ని అందించి అలియన్స్‌క్లబ్ చేయూతగా నిలిచింది. క్లబ్ అధ్యక్షుడు గాజుల భగవాన్, క్లబ్ క్యాబినెట్ కార్యదర్శి దూడం నాగభూషణం, ప్రధాన కార్యదర్శి వెల్దండి లక్ష్మిపతి, కోశాధికారి బొడ్డు తిరుపతి తదితరులు ఉన్నారు.

## చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు కృషి

చేర్యాల, అక్టోబర్ 23 : డివిజన్ కేంద్రంగా చేర్యాలను ఏర్పాటు చేసేందుకు త్వరలో సీఎం రేవంత్‌రెడ్డిని కలుస్తానని మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి హామీ ఇచ్చారు. బుధవారం జేఏసీ చైర్మన్ రామగళ్ల పరమేశ్వర్ ఆధ్వర్యంలో కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిని నాయకులు కలిసి రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు కృషి చేయాలని వినతి పత్రం అందజేశారు. నాయకులు పుర్మ ఆగంరెడ్డి, తోకల ఉమారాణి, అందె అశోక్, అందె బీరన్న, మల్లిగారి యాదయ్య, ఒగ్గు రాజు, చంద శ్రీకాంత్, కొమ్ము రవి, మహాదేవుని శ్రీనివాస్, దాసరి శ్రీకాంత్, ఆడెపు నరేందర్, పుర్మ సంజీవరెడ్డి, సత్యవర్ధన్, వంగపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కోహెడ మండలాభివృద్ధికి కృషి

కోహెడ, అక్టోబర్ 23 : కోహెడ మండలాభివృద్ధికి మంత్రి పొన్నం ప్రభాకర్ నిధులు తెచ్చి పనులు చేపిస్తున్నాడని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మంధ ధర్మయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని శ్రీలక్ష్మి గార్డెన్స్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. నాయకులు బండిపెల్లి నారాయణ, బోయిని జయరాజ్, భీంరెడ్డి తిరుపతిరెడ్డి, చాడ సుదర్శన్‌రెడ్డి, దొమ్మాట జగన్‌రెడ్డి, శెట్టి సుధాకర్, ముంజ తిరుపతి, బందెల బాలకిషన్,వేల్పుల వెంకటస్వామి, పాము శ్రీకాంత్, గాదాసు రాజు, వెల్దండి సతీష్, రాగుల శ్రీనివాస్, తదితరులున్నారు.

## నల్ల పోచమ్మ దేవాలయంలో ఎంపీ పూజలు

తొగుట, అక్టోబర్ 23 : తొగుట మండలంలోని లింగాపూర్‌లో బుధవారం నల్ల పోచమ్మ దేవాలయంలో అమ్మవారి విగ్రహప్రతిష్ఠానోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఎంపీ వెంట మండల అధ్యక్షుడు చంద్రం, నాయకులు విభీషన్ రెడ్డి, నర్సింహారెడ్డి, నర్సింహులు, స్వామి రెడ్డి, చంద్రశేఖర్ గౌడ్ ఉన్నారు.

## 25 నుంచి పశు గణన ప్రారంభం

గజ్వేల్, అక్టోబర్ 23: పశు సంపద ఉత్పత్తి గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి దోహదం చేస్తుందని పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ రమేశ్ బాబు అన్నారు. ఈ నెల 25 నుంచి పశు గణన ప్రారంభమవుతుందన్నారు. సిబ్బంది ఇంటింటికీ తిరిగి వివరాలను సేకరిస్తారన్నారు.

## యువతి అదృశ్యం

తొగుట, అక్టోబర్ 23 : యువతి అదృశ్యమైన సంఘటన తొగుట మండలంలోని లింగాపూర్ గ్రామంలో ఆలస్యంగా బుధవారం వెలుగులోకి వచ్చింది. తొగుట ఎస్సై రవికాంతరావు బుధవారం తెలిపిన వివరాల ప్రకారం.. లింగాపూర్ గ్రామానికి చెందిన చిలువేరు వెంకటలక్ష్మీ శ్రీనివాస్ దంపతులకు ముగ్గురు సంతానం. ముగ్గురు సంతానంలో చిన్న కుమార్తె చిలువేరు శ్రావణి (19) ఈ నెల 22వ తేదీ మంగళవారం తల్లిదండ్రులు కూలీ పనులకు వెళ్లే క్రమంలో ఇంటి వద్దనే ఉన్నది. తల్లిదండ్రులు సాయంత్రం పనులు ముగించుకొని ఇంటికి వచ్చి చూసే వరకు శ్రావణి ఇంట్లో లేదు. దీంతో కలత చెందిన తల్లిదండ్రులు ఆయా గ్రామాల బంధువులకు వద్ద వెతికినా ఆచూకీ లభించ లేదు. బుధవారం తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.